# మంచి రాజైన యోషియా దేవుని వాక్యానికి విధేయుడయ్యాడు

**ప్రార్థన :** "ప్రియ ప్రభువా నీ వాక్యాన్ని నమ్మి, దానిని గౌరవించడానికి దయచేసి ఈ పిల్లలకు సహాయం చేయి"

పిల్లల వయసు, అవసరాలు మరియు వారి ఆధ్యాత్మిక స్థాయిని బట్టి తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

బాలుడైన యోషియా రాజు కథను నేర్పించడానికి సిద్ధంకండి. **2వ దినవృత్తాంతములు 34:1-21 మరియు 29-30**లోని వాక్యభాగాలను చదవండి.



ఒక పెద్ద అబ్బాయి / అమ్మాయి ఈ కథను చదవడంగానీ లేదా కంఠస్థంగా చెప్పడంగానీ చేసిన తర్వాత, క్రింది ప్రశ్నలు అడగండి *(ప్రశ్న ప్రక్కన జవాబు సూచించబడింది)*

- దేవతా విగ్రహాలను, దేవతా పీఠములను మరియు దేవతా స్థంభములను రాజైన యోషీయా ఏం చేశాడు? *(3-4 వచనాలు చూడండి)*
- దేవుని ధర్మశాస్త్ర గ్రంథం యాజకుడైన హిల్కియాకు ఎక్కడ దొరికింది? *(15వ వచనం చూడండి)*
- రాజైన యోషియా దేవుని వాక్యం చదివిన తర్వాత, తన ప్రజలు వాక్యానికి అవిధేయులయ్యారని గ్రహించినప్పుడు దానికి తానెంతో దుఃఖిస్తున్నానని తెలుపడానికి ఏం చేశాడు? *(19వ వచనం చూడండి)*
- దేవుని వాక్యం చదివిన తర్వాత ప్రజలంతా ఏం చేయుటకు సమ్మతించారు? *(32వ వచనం చూడండి)*
- దేవుని వాక్యానికి లోబడే విషయంలో ప్రజలు తమ రాజు యొక్క మాదిరిని అనుసరించారా? *(33వ వచనం చూడండి)*

**కార్యాచరణ :**

- **చిన్నపిల్లలకు :** ఒక బైబిల్‌ను కనబడకుండా దాచిపెట్టి పిల్లలను వెదకమనండి. దొరికిన తర్వాత, యోషీయా రాజుగా ఉన్నప్పుడు ఇలాగే జరిగిందని వివరించండి.
- **పెద్ద పిల్లలకు (వారి వద్ద బైబిల్ గ్రంథాలున్నట్లయితే) :** కొన్ని వాక్యాభాగాల రెఫరెన్సు చెప్పి (గ్రంథము పేరు, అధ్యాయము మరియు వచనముల సంఖ్యను చెప్పి) ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా వెదికి కనుక్కోమనండి. దీనివల్ల పిల్లలు బైబిల్‌లో ఏ గ్రంథం తర్వాత ఏ గ్రంథముందో, ఏ వాక్యమెక్కడ ఉందో నేర్చుకోగలుగుతారు.

రాజైన యోషియా కథలోని కొన్ని సంఘటనలను నాటికగా ప్రదర్శించండి.

- సంఘారాధనలో చిన్న పిల్లలచే ఈ నాటికను ప్రదర్శింపజేయడానికి సంఘ పెద్దలతో కలిసి ఏర్పాట్లు చేయండి.
- చిన్న పిల్లలు ప్రదర్శనకు సిద్ధపడుతుండగా సహాయం చేయమని పెద్దపిల్లలకు చెప్పండి.
- యోషీయా మరియు హిల్కియా పాత్రలను పెద్ద పిల్లలు గానీ లేదా పెద్ద వాళ్ళుగానీ ధరించవచ్చు. అలాగే ఒకరు కథకుడుగా వ్యవహరిస్తూ, కథనంతా వివరిస్తూ మధ్యమధ్యలో పిల్లలు ఏంచేయాలో ఏం మాట్లాడాలో జ్ఞాపకం చేస్తుండాలి.
- రాజు వద్దపనిచేసే సేవకుల పాత్రలను మరియు ప్రజల పాత్రలను చిన్న బిడ్డలతో అభినయింపచేయండి. సేవకులు ఒక బల్లమీద గానీ లేదా కుర్చీపైగాని కాగితాల మధ్య ఒక పుస్తకాన్ని దాచిపెట్టాలి. ప్రజల పాత్రలు ధరించే వారి వద్ద దేవతా పీఠాలను, బలిపీఠాలను సూచించేందుకు పేర్చిన రాళ్ళ కుప్పలు, నాణాలుగా చిల్లపెంకులు మరియు చిన్న పెట్టె ఉండాలి.

**కథకుడు :** 2వ దినవృత్తాంతములు 34:1-21 నుండి కథలోని మొదటి భాగం వివరించి “రాజైన యోషీయా ప్రజలతో ఏం చెప్తున్నాడో వినండి” అనాలి.

**యోషీయా :** “ఇశ్రాయేలు ప్రజాలారా, మనవద్ద ఉన్న ఈ విగ్రహాలతో దేవునికి కోపం పుట్టిస్తాము. కాబట్టి వాటిని ధ్వంసం చేద్దాం.”

**ప్రజలు :** గద్దెవలె లేదా బలిపీఠాల వలె పేర్చిన రాళ్ళకుప్పలను పడద్రోయాలి.

**యోషీయా :** “మనం దేవుని మందిరాన్ని మరమ్మత్తు చేయాలి. ఈ మహత్తర కార్యానికి ఎవరు డబ్బిస్తారు?”.

**ప్రజలు :** “దేవాలయాన్ని బాగు చేయడానికి మేము మా కానుకలు అర్పిస్తున్నాం” అని చెప్పి పెట్టెలో నాణాలు వేయాలి.

**సేవకులు :** పెట్టెలో నుండి డబ్బు తీసుకొని మరమ్మత్తు పనులు చేస్తున్నట్టు నటించాలి. శిథిలాలలో ఒక పుస్తకం దొరికినట్టుగా తీసి హిల్కియాకు ఇవ్వాలి.

**హిల్కియా :** ఓ రాజా! దేవుని మందిరంలో మాకేం దొరికిందో చూడండి! ఇది దేవుని ధర్మశాస్త్రం! కాని మనం దానిలో వ్రాయబడిన ప్రకారం నడుచుకోలేదు. దేవునికి అవిధేయులమయ్యాము!

**రాజు :** (పుస్తకాన్ని ఒకసారి చూసి) ప్రజలందరిని సమావేశపరచండి. దేవుడేం చెప్పాడో వారంతా తెలుసుకోవలసిన అవసరం ఉంది. మనం ఆయన ధర్మశాస్త్రానికి అవిధేయులమైనందుకు దేవున్ని క్షమాపణ కోరాలి.

**ప్రజలు :** “నీవు మంచి రాజువు. మేము నిన్నే అనుసరిస్తాము”

**పెద్ద పిల్లలు లేదా పెద్దవారు :** నాటిక ప్రదర్శన ముగిసిన తర్వాత సహాయపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెల్పాలి.

**ప్రశ్నలు :** ఒకవేళ పిల్లలుఈ నాటికను పెద్దల ముందు ప్రదర్శిస్తే పైన ఇవ్వబడిన ప్రశ్నలను వారు పెద్దవారినడగవచ్చు.

బైబిల్ గ్రంథ పటాన్ని గీయండి. పిల్లలు దానిని చూసి గీయవచ్చు. చిన్న బిడ్డ బైబిల్‌ను హత్తుకొని ఉన్నట్టుగా పటం గీయమని పెద్ద పిల్లలకు చెప్పండి.



- ఆరాధన సమయంలో పిల్లలు తమ పటాలను పెద్ద వారికి చూపెట్టేలా చేయండి.
- మేము దేవుని వాక్యాన్ని ఎంత ప్రేమిస్తున్నామో, ఎప్పుడు దానిని ఎలా తలపోస్తున్నామో ఈ పటాలు చూపిస్తాయి. అని పిల్లలు వివరించాలి.

దేవుడు తన ప్రజలను నడిపించడానికి తన వాక్యాన్ని ఎలా ఉపయోగించాడో వివరించగల ఇతర ఉదాహరణలు పిల్లలు చెప్పాలి.

**కవిత :** కీర్తన 119:1–2 మరియు 9–11లోని వచనాలను ఒక్కొక్కరు ఒక్కొక్క వచనం చొప్పున పిల్లలందరు కంఠత చెప్పాలి.

దేవుని వాక్యం మనకు ఎలా సహాయం చేస్తుందో వివరిస్తూ పెద్ద పిల్లలు ఒక కవితను లేక ఒక పాటను వ్రాయాలి.

**కంఠత వాక్యం :** 2 తిమోతి 3:16ను చిన్నపిల్లలు, 2 తిమోతి 3:16–17ను పెద్ద పిల్లలు కంఠస్థం చేయాలి.

**ప్రార్థన :** తండ్రియైన దేవా! నీ వాక్యం మమ్మల్ని నడిపిస్తుంది మరియు ఆదరిస్తుంది. నీ వాక్యానికి లోబడి దానియందు ఆనందింగలుగునట్లు నీ వాక్యాన్ని అర్థం చేసుకోవడానికి మాకు సహాయంచేయి.



Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net